## వికలాంగులపై మంత్రి సవిత కక్షగట్టి పింఛన్లు తొలగింపు

**అనంతపురం ఆగస్టు 06 నవభూమి బ్యూరో :**శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం శెట్టిపల్లి పంచాయతీ నందు దాదాపు 25 మంది పైగా పింఛన్లను తొలగించడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ పింఛను కోల్పోయిన వికలాంగులతో కలిసి పెనుకొండ ఎంపీడీవోతో మాట్లాడి వీరికి తక్షణమే పెన్షన్లు పంపిణీ చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం వృద్యాప, వితంతువు, వికలాంగులు పింఛన్లు ప్రతి నెల పింఛన్లు తీసుకునే వారిని ఈ నెల నుంచి వికలాంగుల పింఛన్లు తొలగించడంతో కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు, ఎన్నికల ముందు బాబు షూరిటీ అంటూ చెప్పుకొచ్చిన చంద్రబాబు ఇప్పుడు చంద్రబాబు మోసం గ్యారెంటీ అనేలా పరిపాలన చేస్తున్నారన్నారు, ఏడాదిలోపే లబ్ధిదారులైన వికలాంగుల పెన్షన్లు తొలగించడం చాలా బాధాకరమన్నారు, రాష్ట్రంలో వెరిఫికేషన్ పేరుతో లక్షలాది పింఛన్లు తొలగిస్తున్నారని, ఇలానే జరిగితే రాబోయే రోజుల్లో పెన్షన్లు తొలగించిన బాధితులతో కలిసి కలెక్టర్ ఆఫీస్ ను ముట్టడించే కార్యక్రమం చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్





**దెందులూరు ఆగస్టు 6 నవభూమి. :** దెందులూరు నియోజకవర్గం లో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆరోగ్యంతో పాడిపంటలతో ఆనందంగా ఉండేటట్టు చూడు స్వామి అని దుగ్గిరాల తోటలో ఆంజనేయస్వామిని దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్ కోరుకున్నారు. బుధవారం పెదవేగి మండలం దుగ్గిరాల లో తోట లో ఆంజనేయ స్వామి వారి ఆలయ 6 వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు స్వాగతం పలికారు.భక్తులు పెద్ద ఎత్తున ఆంజనేయస్వామి దర్శించుకున్నారు

## జాతీయ రహదారి పక్కన కనకదుర్గమ్మ వారి ఆలయంలో అమ్మవారికి పూజలు



**దెందులూరు ఆగస్టు 6 నవభూమి :** కోరిన కోర్కెలు తీర్చే కలపవల్లిగా అమ్మక అమ్మగా పేరుపొందిన శ్రీ కనకదుర్గమ్మ వారి కి భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. దెందులూరు ఫ్లైఓవర్ పక్కన ఉన్న దెందులూరు పరిధిలోని జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయంలో కనకదుర్గమ్మ వారికి భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయ నిర్వాహకురాలు,యమల కృష్ణ వేణీ(భవాని), రంగారావు దంపతులు,తాళ్లూరి కిషోర్,శ్రీమతి నాగమణి దంపతులు దెందులూరు జాతీయ రహదారి పక్కన ఉన్న కనకదుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున కనకదుర్గమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు

## శ్రీ గౌరీ శంకరుల ఆలయ అభివృద్ధికి విరాళం



**దెందులూరు, ఆగస్టు 6నవభూమి :** పోతునూరు గ్రామపంచాయతీలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండేలా చూడు తల్లి అని పోతునూరు గ్రామ ప్రముఖులు ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి డివిఆర్ కే చౌదరి అన్నారు.మండలంలోని పోతునూరు గ్రామంలో శ్రీ గౌరీ శంకరుల ఆలయ అభివృద్ధికి రూ 25,116 రూపాయల నగదును గ్రామానికి చెందిన డి వి ఆర్ కె చౌదరి విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందించారు . ఈ మేరకు విరాళానికి సంబంధించిన నగదును ఆలయ కమిటీ వారికి వైసిపి ముఖ్య నాయకులు డివిఆర్కె చౌదరి అందించారు.

## ప్రతి ఒక్కరు కుటుంబ వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలి

### మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలు

**దెందులూరు ఆగస్టు 6 నవభూమి :** కుటుంబ వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివాహ బంధం చాలా అమూల్యమైందని ఏలూరు పార్లమెంట్ మాజీ సభ్యులు,(మాజీ) కోటగిరి శ్రీధర్ బాబు అన్నారు. ఏలూరు ఎంపీ కొటగిరి శ్రీధర్ బాబు,సరిత దంపతుల 25 వ వార్షికోత్సవం సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అందరూ బాగుండాలని దేవుడిని కోరుకున్నారు.



## ఈదుపల్లి గ్రామంలో జ్వరాలపై

# క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

**బాపట్ల – నవభూమి:** నగరం మండలం, ఈదుపల్లి గ్రామంలో జ్వరాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈదుపల్లి గ్రామంలో డెంగ్యూ జ్వరంతో ఒక మహిళ మృతి నమోదైనందున జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మంగళవారం ఈదుపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈదుపల్లి గ్రామంలో జ్వరాలు, విష జ్వరాలు ఉన్నాయని తెలియగానే జిల్లా వైద్యాధికారి, సిబ్బంది వెంటనే స్పందించి ఇంటింటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారని ఆయన తెలిపారు. ఈదుపల్లి గ్రామంలో 450 కుటుంబాలు ఉన్నాయని, 1700 మంది నివసిస్తున్నారని ఆయన తెలిపారు. గ్రామంలో ఆయన ప్రతి ఇంటిని పరిశీలించారు. ఈ ప్రాంతం సముద్ర తీర ప్రాంతం కావడం వలన నీరు ఇంకిపోయి ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండని పరిస్థితని ఆయన తెలిపారు. డెంగ్యూ జ్వరంతో తుమ్మల సుబ్బారావు చనిపోయినట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదని ఆయన తెలిపారు. తుమ్మల సుబ్బారావు క్రానికల్ డయాబెటిస్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మరణించినట్లు ఆయన తెలిపారు. తుమ్మ సుబ్బారావు భార్య మహాలక్ష్మి డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ ఆర్.ఎం.పి వద్ద చికిత్స పొందిందని ఆయన తెలిపారు. ఆర్ఎంపీ డాక్టర్ వద్ద వైద్యం పొందుట వలన ఆమె ఆరోగ్యం దెబ్బతిన్నదని ఆయన తెలిపారు. సంబంధిత ఆర్ఎంపీ డాక్టర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. 450 కుటుంబాలను జల్లిడ పట్టి ఫీవర్స్ సర్వే నిర్వహించగా ఎవరికి డెంగ్యూ లక్షణాలు లేవని ఆయన తెలిపారు. ఈదుపల్లి గ్రామంలో తాగునీటి సమస్యను 30 రోజుల్లో పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ దిశగ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈకి ఆయన మంచినీటి సమస్య పరిష్కారంపై పలు సూచనలు చేశారు. గ్రామంలో ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉన్నచోట దోమలు వృద్ధి చెందకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. వైద్యాధికారులు ఇంటింటికి వెళ్లి డెంగ్యూ సంబంధిత వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. పీహెచ్సీ, సిహెచ్సి పరిధిలోని ఆర్ఎంపీ డాక్టర్ లను పిలిపించి వారు చేయవలసిన వైద్యం, చేయకూడని వైద్యం పై అవగాహన కల్పించాలని ఆయన వైద్యాధికారులకు సూచించారు. ఆర్ఎంపీ డాక్టర్లు ఇన్ పేషెంట్లుగా వైద్యం అందించకూడదని ఆయన





అన్నారు.మండల జిల్లా స్థాయిలో,మండల స్థాయిలో ఆర్ఎంపీలు వైద్యం అందించే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఆర్ఎంపీలు పెద్ద కేసులను తప్పు ద్రోవ పట్టించే విధంగా ఉంటే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎవరికైనా వైద్యం వలన ఇబ్బంది కలిగితే జిల్లా కలెక్టర్ వారికి ఏ సమయంలోనైనా ఫోన్ చేసి వివరాలు తెలపవచ్చని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఈదుపల్లి గ్రామస్తులకు తెలిపారు. మహాలక్ష్మికి జ్వరం వచ్చిన సంగతి ఉన్నతాధికారులకు తెలుపకపోవడంలో సంబంధిత ఏఎన్ఎం, నర్స్, ఆశ వర్కర్ పై తగు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా వైద్యాధికారికి సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్యనికి సంబంధించి సిబ్బందిని రోజువారి వేతనం కింద నియమించాలని జిల్లా కలెక్టర్ రేపల్లె ఆర్డిఓ కి సూచనలు జారీ చేశారు. గ్రామంలో ఎప్పటికప్పుడు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ జ్వరాలు పూర్తిగా తగ్గేవరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వైద్యాధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, జడ్పీ డిప్యూటీ సీఈవో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రామసింగవరం కూచిపూడి గ్రామాల్లో

# సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం



**దెందులూరు ఆగస్టు 6 నవభూమి:** అర్హులందరికీ అన్ని పథకాలు అందే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం పెదవేగిమండలంలోని రామసింగవరం, కూచింపూడి గ్రామాల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పాలనను ప్రజలకు వివరిస్తూ స్వయంగా కరపత్రాలను అందజేశారు. ఆపదలో ఆపన్న హస్తమును అందిస్తూ ఇటీవల అనారోగ్య బారిన పడిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను స్వయంగా ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న పలు సమస్యలను స్వయంగా పరిశీలిస్తూ సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.తమ గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అడుగడుగున పూలమాలలతో, పుష్ప గుఛాలతో, శాలువాలతో సత్కరిస్తూ మహిళలు మంగళహారతులతో ఆహ్వానం పలుకుతూ ఘన స్వాగతాలు పలికారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ “ప్రజలందరి ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తూ ఏడాది పాలనను పూర్తి చేస్తుందని ఈ ఏడాది కాలంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పాలనను ప్రజలకు వివరిస్తూ గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసింగవరం గ్రామ సర్పంచ్ అడపా శ్రీనివాసరావు, ఎంపీటీసీ గుర్రం మాధవరావు, తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ దొంగల శ్రీకాంత్,లతో కలిసి చింతమనేని ప్రభాకర్ పర్యటించారు.

ఈ కార్యక్రమంలో పెదవేగి మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఈడ్పుగంటి అనిల్ కుమార్, పెదవేగి సహకార సంఘం బ్యాంకు అధ్యక్షులు తాతా సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు బొప్పన సుధా, బొమ్మిశెట్టి సత్యనారాయణ, కడప రాఘవరావు కూచింపూడి తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గిత్త సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు రామానుజన్ వెంకటేశ్వరరావు, దాసరి శ్రీను, బాలిన సాయి లతోపాటు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మితిమీరిన వేగంతో దూసుకు వెళ్తున్న బాల్యం

**కాశినాయన ఆగస్టు 06 (నవభూమి):** పట్టుమని 15 ఏళ్లు ఉండవు కానీ ద్విచక్ర వాహనాన్ని మాత్రం రయ్ . . రయ్ మని నడిపిస్తారు. మరో వైపు మైనర్ బాలుడు బండి నడుపుతుంటే బండిపై కూర్చున్న తండ్రి మురిసిపోతుంటాడు. ఇలా ఇష్టానుసారంగా ద్విచక్ర వాహనం నడుపుతున్న మైనర్లు ప్రమాదాలకు కారకులవుతున్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపడమే నేరం. అలాంటిది లైసెన్స్ పొందే వయసు అర్హత లేని వాళ్ళు ద్విచక్ర వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణం అవుతున్నారు. కొన్ని సందర్భాల్లో వారే ప్రాణం మీదికి తెచ్చుకుంటున్నారు. ఫలితంగా కుటుంబాల్లో తీరని విషాదం అలుముకుంటుంది. బడిలో పాఠ్యపుస్తకాలతో పాటలతో హుషారుగా గడపాల్సిన చిన్నారులు, ఆకతాయి చేష్టలతో రోడ్లపై ద్విచక్ర వాహనాలు నడుపుతూ పాధచారుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్నారు. కొన్నిసార్లు తల్లిదండ్రులే వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారు ఆకతాయి చేష్టలతో వాహనాన్ని అత్యంత వేగంగా నడిపి దానిని అదుపు చేసే సామర్థ్యం లేక ప్రమాదాలకు కారణం అవుతున్నారు. ఇలాంటి సంఘటనలపై దృష్టి సారించిన పోరుమామిళ్ల పోలీసులు ప్రమాదాలకు కారకులు అవుతున్న అతివేగంగా వాహనం నడిపిన వాహన తనిఖీల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోయిన అలాంటి వారిని గుర్తించి వాహన యజమానులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నారు. యువత మితిమీరన వేగంతో వాహనాలు నడుపుతూ ఒకవైపు ప్రమాదాలు గురవుతున్నారు. మరోవైపు ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నారు. వారిని అదుపు చెయ్యవలసిన తల్లిదండ్రులు ఏమి పట్టనట్లు వివరిస్తున్నారు. దీంతో వారి వేగాన్ని నియంత్రించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటుంటే కొందరు తల్లిదండ్రుల అధిక గారాభావం చూపుతూ తమ పిల్లలు వాహనాలు నడపడాన్ని గొప్పగా భావిస్తున్నారు. మరికొందరు పాఠశాలలకు , కళాశాలలు వెళ్తున్న తమ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇచ్చి మరి ప్రోత్సహిస్తున్నారు. పోలీసుల తనిఖీల్లో మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడిన సందర్భములో వారి తల్లిదండ్రులకు పిలిచి కౌన్సిలింగ్ ఇస్తున్న ఫలితం లేకుండా పోతుంది. ప్రభుత్వ చట్టం ప్రకారం 18 సంవత్సరాలు పూర్తయిన వారు వాహన చోదకులు ప్రయాణం చేయవచ్చు అని నిబంధనలు ఉన్నాయి. అలాగే



ప్రతి వాహన చోదకులు ప్రయాణం చేసే సమయంలో కచ్చితంగా హెల్మెట్ ధరించి , వాహనానికి సిబంధించిన పత్రాలు కలిగి ఉండి , ఇన్స్యూరెన్స్ కూడా చేసుకోవాలి కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఉన్నాయి.: మైనర్లు ద్విచక్ర వాహనలు నడిపితే కఠినమైన చర్యలు పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపడం చట్ట రీత్యా నేరం ఎవరైనా అత్యంత ప్రమాదాలు కారణమైన , పోలీసులకు చిక్కిన వారి తల్లిదండ్రులు వాహన యజమానులపై కఠినమైన చర్యలు తీసుకుంటాం. పిల్లలు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వారి తల్లి దండ్రులను వాహన యజమానిని పిలిచి కౌన్సిలింగ్ ఇస్తున్నాము. ఆర్థికంగా చట్ట పరంగా ఎదురయ్యే నష్టాలను తెలియజేస్తున్నాం. 18 సంవత్సరాల పూర్తయిన వాహన చోదకులు కచ్చితంగా హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలన్నారు. ద్విచక్ర వాహనాలకు సంబంధించి పత్రాలు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. అతివేగంగా ప్రయాణం చేయరాదు అన్నారు . మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడితే కేసు నమోదు చేస్తున్నమన్నారు. తల్లిదండ్రులు ఎవరు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదున్నారు. పోరుమాళ్ళ సర్కిల్ పరిధిలో నిత్యం వేలాది వాహనాలు వస్తుంటాయి. వీటిపై ప్రత్యేకంగా నిఘా ఉంచాం ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాల్సిందే. తప్పు చేస్తూ దొరికితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవు

## తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ మహాదేవి



**నందవరం, ఆగస్టు 06 (నవభూమి):** తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం ఐసిడిఎస్ సూపర్వైజర్ యం మహదేవి పేర్కొన్నారు. నందవరం మండలం హాలహర్వి గ్రామంలో ఎమ్మిగనూరు సిడిపిఓ సఫర్నిసా బేగం ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ మహదేవి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం ఆవరణంలో ప్రపంచ తల్లి వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మహదేవి మాట్లాడుతూ గర్భిణీకి, బాలింతలకు,అత్తలకు తల్లిపాలు ప్రాముఖ్యత తెలియజేస్తూ,ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని తెలిపారు.ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారాన్ని మొదలుపెట్టాలని,క్రమంగా అనుబంధ ఆహార పరిమాణాన్ని పెంచుతూ బిడ్డకు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలని పట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మీదేవి,జయంతి,వనజ బాయి,లలిత మరియు ఆయాలు పాల్గొన్నారు.

## వేగవరం శ్రీ హేలాపురి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో స్టెనో గ్రాఫర్ పరీక్షలు

### పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన రెవిన్యూ డివిజన్ అధికారి అచ్యుత్ అంబరీష్



**దెందులూరు,ఆగస్టు 6: నవభూమి :**పరీక్షలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్ అన్నారు.దెందులూరు మండలం, వేగవరం గ్రామములోని శ్రీ హేలాపూరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ డిపార్టుమెంటు అఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ గవర్నమెంట్ అఫ్ ఇండియా వారు నిర్వహించుచున్న స్టేనో గ్రాఫర్ పరిక్షల జరుపబడుచుండగా, బుధవారం పరీక్షా కేంద్రమును ఏలూరు రెవిన్యూ డివిజినల్ అధికారి (ఆర్ డి వో) అచ్యుత అంబరీష్, మరియు దెందులూరు మండలం తహసిల్దార్ బత్తుల సుమతి తో పర్యవేక్షించారు. సిబ్బందికి పరీక్షల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు సూచనలు జారీ చేశారు .

## ఘనంగా పోతునూరు గ్రామ సర్పంచ్ స్వరూప్ జన్మదిన వేడుకలు



**దెందులూరు ,ఆగస్టు 6 నవభూమి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పోతునూరు గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్ అలియాస్ నాని జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా కనుల పండుగ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్వహించారు.మండలంలోని పోతునూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ బోదుల స్వరూప్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి , దెందులూరు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి నాని , మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ కాటి సుధాకర్, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి, ప్రముఖ పారిశ్రామికవేత్త డివిఆర్ కే చౌదరి బోదుల స్వరూప్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఈ పుట్టినరోజు వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొవ్వలిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**దెందులూరు ఆగస్టు 6 నవభూమి. :** రైతులు తప్పనిసరిగా తమ భూములను భూసార పరిక్ష చేయించుకోవడంతో పాటు ఈ పంట నమోదు చేసుకోవడం ద్వారా అతి అతివృష్టి అనావృష్టి కలిగినప్పుడు రైతులకు ప్రభుత్వం నుండి సాయం అందుతుందని దెందులూరు వ్యవసాయ శాఖ మండల అధికారి ఎల్ శ్రీనివాసరాజు, దెందులూరు ఉద్యానవ శాఖ అధికారి బి. కరణ్ అన్నారు. బుధవారం దెందులూరు మండల కొవ్వలి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఉద్యాన మండల శాఖ అధికారి బి కరణ్, వ్యవసాయ శాఖ అధికారి ఎల్ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సబ్సిడీలను రైతులకు వివరించారు. అనంతరం వ్యవసాయ క్షేత్రంలో పర్యటించి రైతులకు పంటలపై పలు రకాల సూచనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాయుడు, కొవ్వలి రైతులు పాల్గొన్నారు



నవభూమి
www.navabhoomi.in
విజయవాడ
6
గురువారం
07 । జులై,2025

# ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి: ఆర్డీఓ మలోలా



**అనంతపురం, ఆగస్టు 06 నవభూమి** :పంచాయితీ మునిసిపాలిటీ పరిధిలో ఉన్న నీటి వనరుల ఆక్రమణలను గుర్తించి ప్రభుత్వ నిబంధనల మేరకు అట్టివారిపై నోటీసులు జారీ చేసి తొలగించే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ మలోలా సంబంధిత శాఖఅధికారులనుఆదేశించారు. కలెక్టరేట్ లోని మినీకాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి నిఘా కమిటీ (వాచ్ డాగ్ కమిటీ) సమావేశాన్ని డిఆర్ఓ నిర్వహించిపలుఆదేశాలుసూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, నీటి వనరులు మరియు ట్యాంక్ బెడ్స్ లో ఉన్న ఆక్రమణలను అర్బన్ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సమన్వయంతో ఒక బృందంగా క్షేత్రస్థాయిలో వెళ్లి అక్కడ ఉన్న వాస్తవ స్థితిగతులను పరిశీలన చేసి ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించాలని, నీరు సాఫీగావెళ్లేందుకుఅవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.386 ప్రకారం ఇంతకుముందు ఎన్ని చెరువులు, నీటి వనరులు ఆక్రమించారు, వాటిలో ఎన్ని ఆక్రమణలు తొలగించారు, తదితరఅంశాలకుసంబంధించి ఈ సందర్భంగా సమీక్షించారు. వచ్చే సమావేశంలో ఈ అంశాలలో పురోగతిని సాధించాలని జిల్లా రెవెన్యూ అధికారితెలిపారు.ఆక్రమణలను గుర్తించి వాటిని వారంలోగా తొలగించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలోఇరిగేషన్ ఎస్సీ విశ్వనాథరెడ్డి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, పంచాయతీరాజ్, టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# 8న శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లికి సారే చీరా అందజేత




**దెందులూరు ఆగస్టు 6 నవభూమి :** జిల్లాలోని సంతానలక్ష్మిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామదేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయంలో ఈనెల 8వ తేదీన శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గ్రామంలోని ప్రజలందరూ కుల మత వర్గ పార్టీలు కచ్చితంగా గాలాయగూడెం గ్రామదేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లికి 116 మంది ముత్తయిదువులతో కలిసి సారే చీరను అందించడం జరుగుతుందని గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాల తల్లి ఆలయ కమిటీ తెలిపింది. దీనితో పాటు పలు రకాల పిండి వంటలను అమ్మవారికి సమర్పించడం జరుగుతుందని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ కమిటీ తెలిపింది.

# జెస్సీరాజ్‌ను క్రీడా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి



**దెందులూరు ఆగస్టు 6 నవభూమి :** అంతర్జాతీయ స్కేటర్ ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ అవార్డు గ్రహీత జెస్సీ రాజ్ మాత్రపు, దక్షిణ కొరియాలో జూలై 24 నుండి 29 వరకు జరిగిన 20వ ఆసియా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో సోలో డ్యాన్స్ - సబ్ జూనియర్ విభాగంలో రజత పతకం గెలుచుకోవడం ద్వారా తన పతకానికి మరో మైలురాయి జోడించారని మేము గర్విస్తున్నామని ఆంధ్రప్రదేశ్ క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఈరోజు, జెస్సీని ఆంధ్రప్రదేశ్ క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ని జెసిరాజ్ మర్యాదపూర్వకంగా కలవడంతో ఆమెను అభినందించారు. హృదయపూర్వకంగా సత్కరించారు, ఆయన తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు మరియు క్రీడలో ఆమె భవిష్యత్ ప్రయత్నాలకు ప్రభుత్వం నుండి తన పూర్తి మద్దతును అందించారు. ఆమె కోచ్‌లు శ్రీ సింహాద్రి టీం ఇండియా కోచ్ శ్రీమతి ఆదేశ్ సింగ్ వారి అద్భుతమైన శిక్షణ మార్గదర్శకత్వం కోసం ఆయన ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. జెస్సీ ప్రయాణంలో వారి నిరంతర ప్రోత్సాహం నిబద్ధతకు ఆమె తల్లిదండ్రులు మాత్రం సురేష్, రాధా దంపతులను మంత్రి రాంప్రసాదరెడ్డి అభినందించారు.

# అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**అనంతపురం ఆగస్టు 06 నవభూమి:** ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాలు పోషణ వారోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో, ఈ ఏడాది బరమప్ప వీధి - అంగన్వాడీ కేంద్రం లో ఐసిడిఎస్ శాఖ బాల రక్ష భారత్ ఆధ్వర్యంలో ఫ్యూచర్ జనరల్ ఇన్సూరెన్స్ సహకారంతో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ వారోత్సవ సందర్భంగా తల్లిపాల పౌష్టికత, శిశువు ఆరోగ్యం తల్లులకు వచ్చే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడమే లక్ష్యంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ముఖ్యంగా, తల్లులకు గర్భిణీలకు అవగాహన కల్పించుటకు సిడిపిఓ అర్బన్ , ఆరోగ్య సిబ్బంది వాఖ్యానాలు,పాటల ప్రదర్శనలు తల్లులతో అనుభవాలు గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాతృత్వాన్ని గౌరవించడమేకాకుండా, తల్లిపాల ద్వారా పిల్లల ఆరోగ్యం ఎంత బలపడుతుందో తెలియజేయడమే మా ఉద్దేశ్యం. ప్రధాన అతిథులుగా ఐ సి ఎస్ డిపార్ట్మెంట్ నుంచి సిడిపిఓ అనురాధమ్మ, సూపర్వైజర్ , పీడియాట్రిషన్, కార్పొరేటర్ బాల రక్ష భారత్ ప్రతినిధులు హాజరై తమ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు, ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిపాల ప్రాముఖ్యత పట్ల సమాజంలో మరింత పెరిగినందుకు విశ్వసిస్తున్నాం.

# సొసైటీలో ముఖ్యమంత్రి , డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే ఆనందరావు ఫోటోల ఏర్పాటు

**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం సొసైటీ ఆఫీసులో చైర్మన్ చిక్కం ఉమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు ఫోటోలను ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డైరెక్ట్ బొంతులక్ష్మీనారాయణ, డైరెక్టర్ ఉంచే నాగేంద్ర ప్రసాద్ ,చిక్కం పెద్దబ్బులు, చిక్కం భీముడు,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు చిక్కం కాసు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు చిక్కం వెంకటకృష్ణ, రవణం మధు, పేయ్యల దుర్గారావు, నాగులపల్లి పాపయ్య రాజు, సొసైటీ సెక్రటరీ ఆకుల సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు



# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌ను కలిసిన తాండ్ర



**బాపట్ల - నవభూమి :** రాష్ట్ర వ్యాప్త మాజీ సైనికుల సమస్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ను కలిసిన మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. బాపట్ల పట్టణం పటేల్ నగర్ లోని బీజేపీ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ ను కలిసి రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సైనికులు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టీ పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని రెప్రజంటేషన్ అందించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మాజీ సైనికులు ..ల్యాండ్ కోసం అప్లై చేసుకోవటానికి ఉన్నటువంటి మూడు సంవత్సరాల కాల పరిమితిని ఎత్తివేసి తన జీవిత కాలంలో ఎప్పుడైనా ల్యాండ్ కోసం అప్లై చేసుకోవటానికి వెసులుబాటు కల్పించాలి అని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో లోని 26 జిల్లాలలో జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసులు సరిపడా ఉద్యోగస్తులతో పెట్టేలా చర్యలు తీసుకోవాలని,బాపట్లతో సహా, ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్ లో సైనిక్ వెల్ఫేర్ ఆఫీసుల కొరకు, వార్ మెమోరియల్ కొరకు, మాజీ సైనికుల ఆఫీసుల కొరకు స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని,ఫారెస్ట్ డిపార్మెంట్ మొదలగు వాటిలో ఉద్యోగాల కోసం వెలువడుతున్న నోటిఫికేషన్ లలో మాజీ సైనికులకు ఏజ్ రిలాక్సేషన్ ఇవ్వకపోవడం వలన అన్యాయం జరుగుతుంది అని,ఉద్యోగ అవకాశాలలో మాజీ సైనికులకు కేటాయిస్తున్న రెండు శాతం రిజర్వేషన్ లను పెంచి పది శాతం చేయాలి అని,సైనికుల మరియు మాజీ సైనికుల పిల్లల కు ఎదురు అవుతున్న స్థానికత్వ సమస్యను పరిష్కరించాలి అని, రేషన్ కార్డులు మాజీ సైనికులకు ఇవ్వాలి అని, రేషన్ షాప్ లలో మాజీ సైనికులకు కూడా రిజర్వేషన్ పద్ధతిలో కేటాయించాలి అని రెప్రజెంటేషన్ లో కోరినట్లు మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. రాష్ట్రంలో ఉన్న మాజీ సైనికుల సమస్యలపై త్వరలో ప్రత్యేకమైన వర్క్ షాప్ నిర్వహించనున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ తెలిపినట్లు మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, రాష్ట్ర కమిటి సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలా శివా రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, డి వెంకటేశ్వర్లు మొదలగు వారు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్‌లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై

# అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



**బాపట్ల - నవభూమి :** సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్ లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా అధికారులతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నుండి ప్రజలను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో, మండలంలో మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, వైద్యాధికారులు ఒక ప్రణాళిక ప్రకారం నివాస ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆయన తెలిపారు. నగరం మండలంలో, ఈదుపల్లి గ్రామంలో ఒక డెంగ్యూ మృతి నమోదయిందని ఆయన తెలిపారు. డెంగ్యూ వ్యాధి దోమ కాటు వలన వస్తుందని ఆయన అన్నారు. డెంగ్యూ వ్యాధికి కారణమైన దోమలు వాటి సంతానాన్ని మంచినీటి పై వృద్ధి చెందుతాయని ఆయన తెలిపారు. ప్రజలు మంచినీటిని ఐదు రోజుల కంటే ఎక్కువ రోజులు నిల్వ చేయకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని ఆయన తెలిపారు. మంచి నీటిని నిల్వ చేయాల్సిన పరిస్థితుల్లో డ్రమ్ములపై దుస్తులతో, ఇతర వస్తువులతో వాటిని కప్పి ఉంచాలని ఈ ప్రకారంగా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ విషయమై సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్తను సేకరించి వాటిని ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవోలకు ఆయన సూచించారు. పట్టణాల్లో, మండలాల్లో, గ్రామాల్లో ఎక్కడా కూడా నీరు నిలువ ఉండకుండా తగు జాగ్రత్త తీసుకోవాలన్నారు. త్రాగి పడవేసిన కొబ్బరి బొండాలు, పాడైపోయిన టైర్లు మొదలైన వాటిలో నీళ్లు నిలువ ఉండకుండా వాటిని తొలగించాలని ఆయన మున్సిపల్ అధికారులకు తెలియజేశారు. కాలువలను ఎప్పటికప్పుడు శుభపరిచి నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో ఆయిల్ బాల్స్ ను, దోమల లార్వా వృద్ధి చెందకుండా స్ప్రే పిచికారి చేయాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో నీటి సరఫరా సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి నీటిని విడుదల చేయాలని ఆయన ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. నీటిని విడుదల చేసేటప్పుడు క్లోరినేషన్ జరిగిందా లేదా, నీటి సాంద్రతను పరిశీలించి విడుదల చేయాలన్నారు. నీటిని నిలువ చేసే పరిస్థితి లేకుండా సమయానుకూలంగా నీటిని విడుదల చేయాలని ఆయన అధికారులకు సూచించారు. గ్రామాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు, మండల అధికారులు ఒక ప్రణాళిక ప్రకారం బుధవారం నుండి శనివారం లోపు ప్రతి నివాస స్థలమునకు వెళ్లి అక్కడ ఉండే సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని ఆయన తెలిపారు. అధికారులు ఏ రోజు ఏ గ్రామానికి వెళ్లారు, అక్కడ ఉన్న సమస్యలు, వారు తీసుకున్న చర్యలపై ఒక నివేదిక తయారు చేసి ప్రతిరోజు సాయంత్రం ఆయనకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ఒక్క జ్వరం వచ్చినట్లు తెలిసిన వారి బ్లడ్ శాంపిల్స్ సేకరించి వాటిని పరీక్షలకు పంపి వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులను ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిపిఓ ప్రభాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ అనంతరాజు, మండల ప్రత్యేక అధికారులు, డి ఎల్ డి వో లు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై దృష్టిని సారించాలి

- పెండింగ్ పనులను వేగవంతం చేయాలి
- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ



**అనంతపురం ,ఆగస్టు 6నవభూమి:** ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల పై ప్రత్యేక దృష్టిని సారించి వాటిని అమలు చేయాలని అలాగే సి.యం. ఓ. మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, రెవెన్యూ సెక్టార్, పి జి ఆర్ ఎస్ , వివిధ సేవా పోర్టల్ల ద్వారా వచ్చిన ఫిర్యాదుల పెండింగ్ పనులను వేగవంతం చేసిఎప్పటికప్పుడు.పరిష్కరించాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారంసాయంత్రంకలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచిడివిజన్ ,మండలస్థాయి రెవెన్యూ సెక్టార్ తదితర అంశాలకు సంబంధించిన అధికారులతోవీడియోకాన్ఫరెన్స్ నిర్వహించిపలుసూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ కలెక్టర్ సమీక్షిస్తూ ముఖ్యంగా వివిధ రీతిలో వచ్చిన ఫిర్యాదులపై స్పందించి వాటినిక్షుణ్ణంగాపరిశీలించి క్షేత్రస్థాయిలో ఆయా శాఖలోపనిచేస్తున్నఉద్యోగ సిబ్బందిసేవలనువినియోగించుకొనిఅర్జీదారులు సంతృప్తి పొందేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు .ప్రజలకు మంచి చేసేలా అధికారులు ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు.ప్రస్తుత వర్షాకాలంలో పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని అలాగేచెత్తసేకరించితరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ అంశంలో సంబంధిత శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి సమస్యలు లేకుండా పర్యవేక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. పౌరసరఫరా, పిజిఆర్ఎస్ , ఐ వి ఆర్ ఎస్ చుక్కల భూముల ప్రక్రియ తదితర అంశాలలో పురోగతిని సాధించాలని, క్షేత్రస్థాయిలోఉన్నతాసిల్దారులు, సి ఎస్ డి టి లు పిఎఫ్ షాపుల తనిఖీ తో పాటు నిత్యవసరసరుకులుసక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇంచార్జ్ కలెక్టర్ ఆదేశించారు. గుంతకల్, ఉరవకొండ, బొమ్మనహాల్ , పామిడి ఎల్లనూరు ,యాడికి తదితర మండలాల్లో రీఓపెన్ కేసులు ఉన్నందున వాటిని సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ శైలజ , ఈజీ ఆర్ ఎస్ తాసిల్దార్ వాణిశ్రీ, సర్వే ఏ.డి. రూప్ల నాయక్, కలెక్టరేట్ సూపర్డెంట్లు యోగేశ్వరి దేవి రియాజుద్దీన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త అక్రిడిటేషన్లు ఇవ్వాలి




**కర్నూలు నవభూమి:-** మూడు నెలలకు ఒకసారి అక్రిడిటేషన్ల గడువు పొడిగిస్తున్నారని, అలా కాకుండా కొత్త అక్రిడిటేషన్లను వెంటనే మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ యూని యన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరిం చారు. గత ప్రభుత్వం అక్రిడిటేషన్ మంజూరులో అసంబద్ధమైన నిర్ణయాలు, నిబంధనలు విధించడంతో 23వేల నుంచి 9 వేలకు అక్రిడిటేషన్లు కుదించారన్నారు. తాము అధికారంలోకి వస్తే అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్లు ఇస్తామని కూటమి పార్టీల నేతలు చెప్పారని, ఏడాదిన్నర దాటినా ఇంతవరకు కొత్త అక్రిడిటేషన్ల ప్రక్రియ ప్రారంభించ లేదన్నారు. దీంతో చాలా మంది జర్నలిస్టులు హెల్త్‌కార్డు అవకాశం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. తమిళనాడు, బిహార్ రాష్ట్రాల తరహాలో సీనియర్ జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరా రు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని అన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందిం చి సమస్య లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రత్యక్ష ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం




**ఉరవకొండ-నవభూమి:** విడపనకల్ మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం హవలాగి, పాల్తూరు గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులకు వివిధ పథకాల గురించి మరియు మొక్కజొన్న పంటలో ఎరువులు యాజమాన్యం గురించి చర్చించడమైనది. ఈ కార్యక్రమంలో ఏవో పేన్నయ్య, ఏఈఓ కైలాసనాద్, వీఏఏ లు నాయక్, నరసమ్మ ఎంపీఓ మెర్సి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విజయరాయిలో తల్లిపాల వారోత్సవాలు




**దెందులూరు ఆగస్టు 6 నవభూమి :** తల్లిపాలు బిడ్డకు చాలా ముఖ్యమని ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని విజయరాయి గ్రామపంచాయతీ కార్యదర్శి సౌజన్య, ఎం ఎల్ హెచ్ పి సౌభాగ్య అన్నారు. బుధవారం పెదవేగి మండలం విజయరాయి గ్రామంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లులకు మీటింగ్ పెట్టి తల్లిపాలు ప్రాముఖ్యత గురించి వివరించడమైనది విలేజ్ సెక్రటరీ ఆశలు హెల్త్ స్టాఫ్ పాల్గొన్నారు ముర్రుపాలు పిల్లలకు మొదటి టీకా అని 6 నెలల కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తెలియచేయడమైనది అనంతరం ర్యాలీ నిర్వహించారు. వైద్య శాఖ అంగన్వాడి ఆరోగ్య కార్యకర్తలు ఆశా

# మెటల్ రోడ్డు వేయించిన సర్పంచ్



**పుల్లలచెరువు-నవభూమి:** పుల్లలచెరువు.సుగాలి తండా నందు మురికి నీరు రోడ్డుపైకి వస్తూ ఉండగా తండాలోని నివసించుచున్నవారికి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్నది. అని పలువురు తండా వాసులు పుల్లల చెరువు గ్రామ సర్పంచికి విషయం తెలియజేయగా తక్షణమే స్పందించి తండాలో ఉన్న మెటల్ రోడ్లను బాగు చేయించాడు తండావాసులు సర్పంచిఓబులేసు కు కృతజ్ఞతలు తెలిపారు

# 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం





**ఉరవకొండ నవభూమి:** విడపనకల్ మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం హవలాగి, పాల్తూరు గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులకు వివిధ పథకాల గురించి మరియు మొక్కజొన్న పంటలో ఎరువులు యాజమాన్యం గురించి చర్చించడమైనది. ఈ కార్యక్రమంలో ఏవో పేన్నయ్య, ఏఈఓ కైలాసనాద్, వీఏఏ లు నాయక్, నరసమ్మ ఎంపీఓ మెర్సి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రమోహన్ మృతి పార్టీకి తీరని లోటు

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి


**అనంతపురం ఆగస్టు 06 నవభూమి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మడకశిర చంద్రమోహన్ (55) గుండెపోటుతో ఉదయం హఠాన్మరణం చెందడం పట్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎన్నారై వింగ్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీ స్థాపన కాలం నుంచే నిస్వార్థంగా పార్టీ బలోపేతానికి కృషి చేసిన చంద్రమోహన్, నిబద్ధతగల నాయకుడిగా గుర్తింపు పొందారని ఆయన పేర్కొన్నారు. వారి మృతి పార్టీకి, కుటుంబానికి తీరనిలోటని ఆయన అన్నారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని చంద్రమోహన్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.





నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
గురువారం
07 జులై 2025

# సమస్యలపై లోక్‌సభలో ప్రస్తావించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం ఆగస్టు 06 నవభూమి :**అనంతపురం లోక్‌సభ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంట్‌లో నిబంధన 377 కింద మాట్లాడుతూ, సభ్యుల స్థానికాభివృద్ధి పథకం ఎంపీ లాడ్స్‌ తక్షణ మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని గట్టిగా ప్రస్తావించారు. 2011 నుండి ప్రతి ఎంపీకి ఎం పి లాడ్స్ కింద సంవత్సరానికి కేటాయించే రూ. 5 కోట్ల నిధులు ఈ రోజుల్లో ద్రవ్యోల్బణం, నిర్మాణ వ్యయాల పెరుగుదల, ప్రజా అవసరాల పెరుగుదలతో తక్కువగా మారిపోయాయని పేర్కొన్నారు. అనంతపురం వంటి విస్తృత గ్రామీణ నియోజకవర్గాలలో తాగునీటి కొరత, రహదారి లేమి, అభివృద్ధి లోపాలు వంటి సమస్యలు పెరుగుతున్న తరుణంలో, ప్రస్తుత నిధులు ప్రాథమిక అవసరాలకే సరిపోవడం లేదన్నారు. అలాగే ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై జి ఎస్ టి విధించడాన్ని తప్పుపడుతూ, ఇది లాభాపేక్షలేని, ప్రజా సంక్షేమ పథకమైన ఎంపీ లాడ్స్ యొక్క అసలు ఉద్దేశానికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. కేంద్రం అమలు చేస్తున్న ఇతర సంక్షేమ పథకాల మాదిరిగానే, ఎంపీ లాడ్స్ పనులకూ జి ఎస్ టి మినహాయింపు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఆర్థికమంత్రి ని గణాంకాలు మరియు కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖను ఈ క్రింది డిమాండ్లు పరిశీలించాలని కోరారు. 1. ప్రతి ఎంపీకి ఎం పి లాడ్స్ కింద నిధులను కనీసం రూ. 10 కోట్లకు పెంచాలి. 2. ఎం పి పనులకు పూర్తిగా జి ఎస్ టి మినహాయింపు ఇవ్వాలి. ఈ చర్యల ద్వారా రాయలసీమ వంటి వెనుకబడిన ప్రాంతాలలో గ్రామీణ అభివృద్ధికి బలమైన తోడ్పాటు అందుతుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

## నియామక ఉత్తర్వులను అందజేసిన జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ





**అనంతపురం ఆగస్టు 06 నవభూమి :**జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తూ అకాల మరణం చెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు, కారుణ్య నియామకాలు అందించడంలో భాగంగా, అర్హత కలిగిన పదమూడు (13) మందికి జూనియర్ సహాయకులుగా ఉద్యోగాలను కల్పిస్తూ, వారికి నియామక ఉత్తర్వులను ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ జిల్లా పరిషత్ కార్యాలయంలోని వారి చాంబర్ నందు అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ స్పందిస్తూ జడ్పీ పాలకవర్గం, అధికార యంత్రాంగం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్నారని, ఇందులో భాగంగానే జిల్లా ప్రజా పరిషత్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున కారుణ్య నియామకాలు, పదోన్నతులను కల్పిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా ఉద్యోగులకు, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శివ శంకర్ , ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారిణ వెంకట సుబ్బయ్య ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలుగా ఈర్లే అనురాధ



**మాడుగుల ఆగస్టు 7 నవభూమి:** నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కుమార్తె ఈర్లే అనురాధ ను రాష్ట్ర వైసిపి మహిళా విభాగం వర్కింగ్ కమిటీ అధ్యక్షురాలుగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాలు జారీ చేసింది. ఈమె ప్రస్తుతం మాడుగుల నియోజక వర్గం లోని కే.కోటపాడు జడ్పీటీసీగా , అనకాపల్లి మహిళా విభాగం అధ్యక్షురాలు గా పని చేస్తున్నారు. ఈమె పూర్వపు ఉత్తరాంధ్ర జిల్లాలను పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె ను నియోజక వర్గం లోని వైసిపి నాయకులు కార్యకర్తలు ఆమె కు అభినందనలు తెలియజేసారు.

## కాశినాయన మండలం సొసైటీ బ్యాంక్ చైర్మన్ గా మురుకూటి గురివి రెడ్డి



**కాశినాయన, ఆగస్టు 6 (నవభూమి):** కాశినాయన మండలం సొసైటీ బ్యాంక్ చైర్మన్ గా మురుకూటి గురివి రెడ్డి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన స్వస్థలం కాశి నాయన మండలం అక్కంపేట గ్రామానికి చెందిన మురుకుటి చిన్న గురివిరెడ్డి టీడీపీ పార్టీనీ బలోపేతం చేశారు. ఈయన సేవలను గుర్తించి పార్టీ మండల సొసైటీ బ్యాంక్ చైర్మన్ గా నియామకం చేశారు. ఈ సందర్భంగా గురివి రెడ్డి మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ , టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకంతో ఇచ్చిన ఈ పదవి కి శక్తివంచ లేకుండా రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. పార్టీ కోసం కష్టపడిన మమ్మల్ని గుర్తించిన అధిష్టానానికి మరోసారి కృతజ్ఞతలు తెలిపామన్నారు.

## సూపర్ సిక్స్ పథకాల ఆకర్షణ - పార్టీని వీడుతున్న వైసీపీ శ్రేణులు

**కాశినాయన, ఆగస్టు 6 (నవభూమి):**పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితీష్ రెడ్డి అన్నారు. కాశినయన మండలంలోని అంబవరం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు బద్వేల్ టిడిపి ఇంచార్జ్ రితిష్ రెడ్డి సమక్షంలో కడప పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు గురివిరెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ టిడిపి కార్యాలయంలో వైసీపీని వీడి 30 కుటుంబాలు టిడిపిలో చేరారు. రితీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించాలనేదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచే వైసీపీ నుండి టిడిపిలోకి చేరామని వారన్నారు. ప్రతి గ్రామం సస్యశ్యామలంగా ఉండాలంటే ప్రతి నాయకుడు కార్యకర్త ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు. గత ప్రభుత్వంలో గ్రామాలు ఎటువంటి అభివృద్ధి చెందలేదు అన్నారు. ప్రతి కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి గ్రామంలో టీడీపీ జెండాలు ఎగరవెయ్యాలన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి కాశినాయన మండలం ఇంచార్జ్ లక్కిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టిడిపి మండల యువజన నాయకుడు పంగ రవీంద్రారెడ్డి, మండల నాయకుడు రోహిత్ రెడ్డి, టిడిపి మండల నాయకుడు బుసిరెడ్డి వెంకట్రామిరెడ్డి , పార్టీలో చేరిన వారు జెండాల , ఖాసిం పీరా ,మాజీ సర్పంచ్ భర్త , ఖాజా , శేఖర్ , సుబ్బరాయుడు ,షరీఫ్, పీరయ్య పలువురు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి


◆ బాపట్ల జిల్లా వైద్యాధికారిణి.విజయమ్మ,మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి





**బాపట్ల - నవభూమి :** సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని బాపట్ల జిల్లా వైద్యాధికారిణి . విజయమ్మ మునిసిపల్ కమిషనర్ .రఘునాథ రెడ్డి సచివాలయ పారిశుద్ధ్య, పర్యావరణ కార్యదర్శులు, ఏఎన్ఎం లు, ఎమినిటీ సెక్రటరీలకు తెలిపారు. కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశాలను అనుసరించి పురపాలక సంఘ కమిషనర్ వారి ఛాంబర్ బుధవారం సాయంత్రం సచివాలయ పారిశుద్ధ్య, పర్యావరణ కార్యదర్శులు, ఏఎన్ఎం లు, ఎమినిటీ సెక్రటరీలతో బాపట్ల జిల్లా వైద్యాధికారిణి . విజయమ్మ మునిసిపల్ కమిషనర్ .రఘునాథ రెడ్డి సీజనల్ వ్యాధుల గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశము లో జిల్లా వైద్యాధికారిణి మాట్లాడుతూ ప్రమాదకర సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియ, టైఫయిడ్ వంటి విష వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాటిపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వాటి నివారణ చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే - ఫ్రైడే కార్యక్రమమును తప్పక నిర్వహించాలని సూచించారు. అందులో భాగంగా గృహాల మధ్య నీటి తొట్టెల లో ఎక్కువ రోజులు నుండి (రెండు రోజుల కంటే ఎక్కువ)నీటి నిల్వలను ఉంచరాదని అట్లు ఉన్న నీటి నిల్వలను,కొబ్బరి బోండాలను, ప్లాస్టిక్ వ్యర్థాలను పనికిరాకుండా నిరుపయోగంగా గృహాల మధ్యలో ఉన్న వస్తువులను తొలగించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా ప్రతిరోజు పర్యటించి వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలను గుర్తించి తాగునీటి సరఫరా సక్రమంగా జరుగుచున్నది లేదో పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతిరోజు నీటి నమూనాలను సేకరించి క్లోరిన్ పరీక్షలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతిరోజు ప్రధాన, అంతర్గత వీధుల లో పర్యటించి త్రాగునీటి పైపులైను లీకేజీలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన వాటిని సరిచేయాలని ఆదేశించారు. ప్రతిరోజు వార్డుల లో నిర్వహించే పారిశుద్ధ్య కార్యక్రమాలను గురించి పారిశుద్ధ్య కార్మికులకు సూచనలు చేసి పారిశుధ్యం మెరుగు పడే విధంగా కృషి చేయాలని అన్నారు. దోమలు ప్రబలకుండా డ్రైనేజీల లో యాంటీ లార్వాల్ పిచికారి తప్పక చేపట్టాలన్నారు. ప్రధాన డ్రైనేజీల లో వార్డుల అంతర్గత డ్రైనేజీల మట్టి పూడికలు ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. పురపాలక సంఘానికి పట్టణ ప్రజలు కూడాను సహకరించి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రాణాంతక వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకొని పట్టణ పారిశుధ్యంలో విషయంలో మీ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆశించారు. ప్రజారోగ్యం విషయమై పై తెలిపిన సూచనల అమలులో సిబ్బంది అందరును విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అట్లు లేని యెడల క్రమశిక్షణ చర్యలకు వెనుకాడేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశము లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్. యస్.కృష్ణారెడ్డి ,పట్టణం లోని అన్ని పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యులు, శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్. కరుణా, ప్రజారాజ్య విభాగ సిబ్బంది పాల్గొన్నారు

## అనధికార ప్లాట్ల, లేఅవుట్ల క్రమబద్ధీకరణపై అవగాహన



**బాపట్ల - నవభూమి :** అనధికార ప్లాట్ల, లే-అవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్. ఆర్. ఎస్)గూర్చి పురపాలక సంఘ లైసెన్సుడ్ టెక్నికల్ పర్సన్స్,లైసెన్సుడ్ ఇంజనీర్స్ , సచివాలయ వార్డు ప్రణాళిక విభాగ కార్యదర్శులతో బుధవారం సాయంత్రం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు జారీ చేసిన జి. ఓ . ఎం. ఎస్ నంబర్ 134, ఎం . ఏ %డ% యు.డి డిపార్ట్మెంట్ తేది 26-07-2025 ద్వారా అక్రమ లే-అవుట్ల నందలి ప్లాట్లను క్రమబద్ధీకరించుకొనుటకు ఎల్. ఆర్. ఎస్ స్కీమును ప్రవేశపెట్టి ఉన్నారని తెలిపారు. దాని విషయమై పట్టణ పరిధిలోని అనధికార లే-అవుట్ లను యుద్ధ ప్రాతిపదికన గుర్తించి సదరు లే-అవుట్ యజమానులకు ఎల్. ఆర్. ఎస్ స్కీము నియమ నిబంధనలను తెలియపరచి పట్టణ పరిధిలోని అన్ని లే -అవుట్ లు, అనధికార లే -అవుట్ లలోని ప్లాట్లు 100 శాతం ఈ స్కీము లో అనుమతి పొందేలా పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది, లైసెన్స్ టెక్నికల్ ఇంజనీర్స్, టెక్నికల్ పర్సన్స్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఎల్. ఆర్. ఎస్ పథకం గూర్చి అనధికార ప్లాట్ల యజమానులకు అవగాహన కల్పించి ఈ స్కీము దరఖాస్తు అర్హతలు, ప్రయోజనాలను గూర్చి వివరించాలని సూచించారు. జూన్ 30 లోపు రిజిస్ట్రేషన్ పొందినటువంటి ప్లాటు యజమానులు ఈ స్కీము పరిధిలోనికి వస్తారని అన్నారు. ఎల్. ఆర్. ఎస్ పథక ప్రారంభ జులై 26 నుండి అక్టోబర్ 24 వరకు ప్లాట్ యజమానుదారులు ఆన్లైన్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎంతో కాలం నుండి పరిష్కారం పొందని ప్లాటులకు క్రమబద్ధీకరించుకొనడానికి ఇది ఒక సువర్ణ అవకాశముగా ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్.ఆర్.ఎస్ స్కీము ద్వారా అనుమతులు పొందిన యజమానుదారులకు పురపాలక సంఘం నుండి అనేక ప్రయోజనాలు అందుతాయని అన్నారు. మౌళిక వసతులైన సిమెంట్ రోడ్డు,డ్రైనేజీలు, వీధి దీపాలు పురపాలక సంఘం వారి ద్వారా సమకూర్చబడతాయని తెలిపారు. అలాగుననే అనధికార లే- అవుట్ లు ఎల్. ఆర్. ఎస్ పథకము ద్వారా ప్లాటు క్రమబద్ధీకరించుకున్న యెడల సదరు ప్లాటులకు బ్యాంకు వారి ద్వారా సులభ ఋణ సదుపాయం చేకూరుతుందని తెలిపారు. ఈ సమావేశం లో పట్టణ ప్రణాళిక విభాగ అధికారి ఎస్.మల్లికార్జున రావు పాల్గొన్నారు.

# ఎంపీఈవోలకు గుర్తింపు ఏదీ?

**పాణ్యం, నవభూమి:-**ఎంపీఈవోలు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నా వారికి గుర్తింపు మాత్రం అం తంత మాత్రమే ఉంది. వ్యవసాయ శాఖను మరింత అభివృద్ధి బాట పట్టించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా 2014 డిసెంబరు 18న అప్పటి టీడీపీ ప్రభుత్వం ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యవసాయ శాఖలో 306 ఎంపీఈవో పోస్టులను నిర్ణీత గౌరవ వేతనం నెలకు రూ. 8వేల చొప్పున నియమించింది. కాంట్రాక్టు పద్ధతిపై రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన జీవోఆర్టీ నెంబరు 693 ఎఅండ్‌సీ (వ్యవసాయ శాఖ2)అనుసరించి మొదటి విడత నియామకాలు జరిపింది. వీరిలో 109 మంది మహిళలున్నారు. ఎంపికలో స్థానికు లకు 80 శాతం, 20 శాతం స్థానికేతరులకు 80శాతం మార్కులతో మౌఖికపరీక్ష ఆధారంగా 20 శాతం మార్కులు పరిగణలోకి తీసుకొని ఎంపిక చేశారు. సచివాలయాల వ్యవస్థను తీసుకువచ్చి..గత వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ శాఖలో పని చేస్తున్న వీరికి ఎలాంటి గుర్తింపు ఇవ్వలేదు. సచివాలయాల వ్యవస్థ తీసుకువచ్చి నిర్లక్ష్యం చేసిందని ఎంపీఈవోలు ఆరోపిస్తున్నారు. సచివాలయాల సిబ్బందితో అర్హత గల ఎంపీఈవోలు సచివాలయాల సిబ్బందితో పాటు సమానంగా విద్యార్హతలు ఉండి, సమానంగా పనిచేస్తున్నా వేతనంలో మాత్రం సమాన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖలో డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా కలెక్టర్ ఆధ్వర్యంలో అభ్యర్థులను ఎంపిక చేశారు. 2014 నుంచి రూ. 8వేల వేతనంతో వీరు పనిచేస్తుండగా 2019లో టీడీపీ ప్రభుత్వం వేతనాన్ని రూ. 12 వేలకు పెంచింది. అప్పటి నుంచి వీరి వేతనాలు గానీ, ఎలాంటి ఇతర సౌకార్యాలు పెంచలేదు. వీరికి ఏలాంటి గుర్తిం పు దక్కలేదని ఆరోపిస్తున్నారు. పనికి సమానమైన వేతనం ఇవ్వాలని కోరుతున్నారు. ఉద్యోగ భద్రత కరువై తక్కువ వేతనంతో బతుకీ దుస్తున్నామని పేర్కొంటున్నారు. ప్రస్తుత ఖర్చులకు ఈవేతనం ఏమాత్రం సరిపోదని పనిభారం పెరిగిందని సరైన న్యాయం చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. చాలీచాలని వేతనాలతో..మార్చి నెల నుంచి ఇప్పటి వరకు వేతనాలు అందక తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నట్లు ఎంపీఈవోలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్న వీరి జీవనంపై వేతనాలు అందకపోవడం సమస్య మరింత భారం గా మారినట్లు పేర్కొంటున్నారు. ఐదు నెలలుగా వేతనాలు అంద కుండా ఎలా పని చేయాలని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం వేతనాలు మంజూరు చేయక పోవడంతో ఎంపీఈవోలు సమ్మె బాట పట్టను న్నట్లు తెలిసింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎంపీఈవోల సంఘాలు పెన్‌డౌన్ సమ్మెపై చర్చలు కొనసాగిస్తున్న ట్లు సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. రైతులకు ప్రభుత్వం అందించే పథకాలు రైతులకు చేరువయ్యేలా కృషి చేస్తున్న ఎంపీఈవోల వ్యవస్థ నీరుగారే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొంటున్నారు. శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి..ఎంపీఈవోలను ప్రభుత్వం శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి. ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచాలి. పనితనాన్ని గుర్తించి సరైన న్యాయం చేయాలి. మార్చినుంచి అందాల్సిన వేతనాలు వెంటనే మంజూరు చేయాలి. పని భారం పెరిగింది ఆమేరకు వేతన సవరణ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం చేపట్టాలి. రాష్ట్ర వ్యాప్తంగా 1,394 మంది, ఉమ్మడి కర్నూలు జిల్లాలో 346 మంది ఎంపీఈవోలు విధులు నిర్వహిస్తున్నారు. జింకల ప్రసాద్, ఏపీఎంపీఈవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, నంద్యాలవేతన బకాయిలు మంజూరు చేయాలి ఎంపీఈవోలకు ప్రభుత్వం వేతన బకాయిలు వెంటనే మంజూరు చేయాలి. రైతులకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే ఎంపీఈవోలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదు. ఎంపీఈవోల వ్యవస్థను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి. పనికి తగ్గ వేతనాన్ని అందించి న్యాయం చేయాలి. ప్రభుత్వం ఎంపీఈవోల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళనలు చేపడుతాం.





## వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన కార్యక్రమం




**మాడుగుల ఆగస్టు 6 నవభూమి:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రజల వద్దకు చేరేలా విస్తృత ప్రచారం చేయాలని నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు మండలం లోని జేడి పేట పంచాయితీ లో పంచాయితీ కార్యదర్శి జాజిమొగ్గల ప్రసాద్,మండల తెలుగు యువత అధ్యక్షులు వడ్డీ రాజ్ కుమార్ ఆధ్వర్యం లో బుధవారం వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాట్సాప్ గవర్నెన్స్ లో రెవెన్యూ, సచివాలయం,పంచాయితీ తదితర వాటిని ప్రజలు ఈ విధంగా ఉపయోగించుకోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైలుగా తోబుట్టువులు



**అమలాపురం . ఆగస్టు6.(నవభూమి ప్రతినిధి):** అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మల్కిపురం మండలంనకు చెందిన కడలి కరుణ రేవతి తోబుట్టువులు ఎస్సైలు గా ఎంపికయ్యారు. బి సికి చెందిన వీరిద్దరు పట్టుదలతో వారి లక్ష్యం నెరవేర్చుకున్నారు. వీరి కి శిక్షణ ఇచ్చి వీరి లక్ష్యం సాధించేందుకు ఎస్ పి మోకా సత్తిబాబు అండగా నిలిచి వీరి విజయానికి శ్రీ కారం చుట్టారు. ఈసందర్భంగా మోకా సత్తిబాబు మాట్లాడుతూ తోబుటువులు ఇద్దరు చాల తెలివైన వారని వారి తెలివి తేటలు గ్రహించి కుటుంబంలో ఒక్కరికే ఫ్రీ కోచింగ్ ఇప్పించాలనే విధానాన్ని సడలించి ఇద్దరికీ ఫ్రీ కోచింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అ నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఇద్దరూ ఎస్సైలుగా సెలెక్ట్ అయ్యారన్నారు ,ఇద్దరిని విజయవాడ సిటీ పోలీస్ కు అలాట్ చేయడం చాలా ఆనందంగా ఉన్నారు..

## శభాష్.. మేజర్ కవిత!



**శ్రీకాకుళం, నవభూమి:-**సిక్కోలు యువతికి అరుదైన గౌరవం దక్కింది. మెట్టూరు గ్రామానికి చెందిన వసుపల్లి కవిత బ్రహ్మపుత్ర నదిలో 1040 కిలోమీటర్ల ర్యాఫ్టింగ్ ప్రయాణం చేసి అరుదైన రికార్డు నెలకొల్పింది. ఇటీవల లండన్‌కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు తన పేరును నిలుపుకొన్నారు. బ్రహ్మపుత్ర నదిలో అన్ని కిలోమీటర్లు ర్యాఫ్టింగ్ యాత్రను పూర్తిచేసిన ఏకైక మహిళగా రికార్డు సొంతం చేసుకున్నారు. ఈ ప్రమాదకరమైన ప్రయాణంలో ర్యాఫ్ట్ నాలుగుసార్లు తిరగబడింది. ప్రవాహధాటికి చిక్కుకుపోయిన సందర్భాలూ ఉన్నాయి. అయినా టీమ్ వర్క్.. భగవంతుని ఆశీస్సుల వల్ల గమ్యాన్ని చేరుకున్నామని మేజర్ కవిత వెల్లడించారు. ఇంతటితో ఆగకుండా 'మౌంట్ గౌరిచెన్' పర్వతం అధిరోహించే యాత్రలో 5,900 మీటర్ల ఎత్తున అపస్మారక స్థితిలోకి వెళ్లిన సహపర్వతారోహకుడిని కాపాడి ఆమె అసాధారణ ధైర్యాన్ని చూపించింది. ఇందుకు గుర్తింపుగా 'సీఓఏఎస్ కామెండేషన్ అవార్డు' ఆమెకు లభించింది. ఈ నేపథ్యంలో ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మేజర్ కవిత కలుసుకున్నారు. కవిత సాహసయాత్రలు, ప్రత్యేకించి అడ్వెంచర్ స్పోర్ట్స్‌ని ముఖ్యమంత్రి ప్రశంసించారు. 'మేజర్ కవిత జీవిత ప్రయాణం దేశ యువతకు ప్రేరణగా నిలుస్తుంది. యువతీ యువకులు అడ్వెంచర్ రంగాల్లో తమకు ఇష్టమైన మార్గాన్ని ఎంచుకుని ముందుకు సాగాలి' అని సీఎం అన్నారు.

## టీచర్ ప్రోత్సాహం.. గ్రామస్థుల చొరవ

**కవిటి, నవభూమి:-** టీచర్ ప్రోత్సాహానికి గ్రామస్థుల చొరవ తోడవడంతో ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మూడు రెట్లు పెరిగింది. మండలంలోని దూగానపుట్టుగ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 1నుంచి 8వ తరగతి వరకు 47 మంది విద్యార్థులు చదివేవారు. రాష్ట్ర ప్రభు త్వం తెచ్చిన నూతన విద్యా విధానంతో ఈ పాఠశాలలో ఒకటి నుంచి 5 తరగతులు మాత్రమే మిగిలాయి. ఈ తరగతుల్లో కేవలం 13మంది విద్యార్థులే ఉన్నారు. దీంతో గ్రామంలో పాఠశాల మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని ఏకోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న రాజేష్ గ్రామస్థులకు చెప్పారు. దీంతో గ్రామస్థులంతా కలసి ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లారు. పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ విద్యాసంవత్సరంలో 42మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. మొత్తంగా ఈ ఏడాది 55మంది విద్యార్థులు అయ్యారు. దీంతో నూతన పాలసీ ప్రకారం మోడల్ ప్రైమరీ పాఠశాల అయ్యేందుకు అవకాశం ఉందని ప్రధానోపాధ్యాయుడు రాజేష్ తెలిపారు. మండల విద్యాశాఖాధికారి ధనుంజయ మజ్జి పాఠశాలను మంగళవారం సందర్శించి గ్రామస్థులు, ఉపాధ్యాయుడిని అభినందించారు.

నవభూమి
www.navabhoomi.in
8 విజయవాడ
గురువారం
07 , జులై,2025

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం: జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల – నవభూమి :** మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ట్రాఫిక్ ఉల్లంఘనల నివారణ చర్యలలో భాగంగా ఆగస్టు నెలలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఎన్ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో సోమ, మంగళవారాల్లో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించగా, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 48 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయబడినట్టు తెలిపారు. వీరిని సంబంధిత న్యాయస్థానాలలో హాజరుపరచడం జరుగుతుందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్పీ స్పష్టం చేశారు.

అలాగే, అతివేగం, హెల్మెట్ ధారణ, బ్లాక్ స్పాట్ సందర్శన వంటి వాటి పై కూడా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని, ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.

## అమలాపురం ఆర్టీసీ డిపోని ఆకస్మిక తనిఖీ చేసిన జెసి టీ శాంతి





**అమలాపురం నవభూమి:–** అంబేద్కర్ కోనసీమ జిల్లా.రోడ్డు రవాణా సంస్థ పరిధి. అమలాపురం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయా ణికుల వసతులపై. జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. బస్సు స్టేషన్ లోని సౌకర్యాల గురించి ఆమె నేరుగా ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు తాగునీరు, టాయిలెట్లు, రిజర్వేషన్ కేంద్రం,, సమా చార కేంద్రం విద్యార్థుల కొరకు బస్ పాస్ కౌంటర్, కార్గో కేంద్రాలను ఆమె పరిశీలించి పరిశుభ్రత నిర్వహణ బస్టాండ్ లో బస్సులలో వసతులు రిజర్వేషన్స్ సౌకర్యాలు సమయపాలన పాటించటం తో పాటు ప్రయాణికులకు అన్ని వసంత కల్పించి ప్రజలు సంతృప్తి స్థాయిలను మెరుగుపరచాలని. ఆర్టీసీ అధికారు లను ఆదేశించారు . అనంతరం ప్రజా రవాణా అధికారి ఎస్టిపి రాఘవ కుమార్ బస్టాండ్ లో నిర్వ హించిన తీరు ను గూర్చి పూర్తిగా వివరిం చారు. తదుపరి డిపో లోని గ్యారేజ్‌లోని బస్సుల నిర్వహణ గురించి అమలాపురం డిపో మేనేజర్ చల్లా సత్యనా రాయణ మూర్తి జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి కి వివరించారు. అనంతరం డిపో అధికా రులతో సమావేశం నిర్వహించి ఈ నెల 15 వ తేదీ నుండి అమలులోకి రానున్న ఆర్టీసీలో మహిళ లకు ఉచిత ప్రయాణం స్త్రీ శక్తి పథకం అమలు కై ముం దుగా సర్వసన్నద్ధం కావా లని సూచించారు అదనపు రెవెన్యూ గురించి కార్గో ఆ దాయం పెంచుకోవాలని ఆమె సూచించారు. ప్రతి అంశంలో ఆర్టీసీ అధి కారులు ప్రజాసంతృప్తి స్థాయిలను మెరుగుపరిచి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకొన రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పేదల అభివృద్ధే పీ-4 లక్ష్యం




**శ్రీకాకుళం నవభూమి:–** రాష్ట్రంలోని పేదలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా చేపట్టిన పీ–4 కార్యక్రమాన్ని ఈనెల 19 ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సూచించారు. మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో అమరావతిలోని సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యున్నత స్థానంలో ఉన్న 10శాతం మంది అట్టడుగు స్థానంలో ఉన్న 20శాతం మంది పేదలను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ఈనెల 15లోగా ఎంపికలను పూర్తి చేసి, 19న ప్రారంభానికి సిద్ధంగా ఉండాలన్నారు. బంగారు కుటుంబాలను ఇప్పటికే దత్తత తీసుకున్న వారిని అభినందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, సీపీవో ప్రసన్నలక్ష్మి, డ్వామా పీడీ సు?ధాకర్, ఉద్యానశాఖ అధికారి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారులను ఏమార్చి..

**సోంపేట, నవభూమి:–** ఏటీఎంల వద్ద ఖాతాదా రులను ఏమార్చి నగదు చోరీ చే స్తున్న ముగ్గురు వ్యక్తులను అరె స్టు చేసినట్టు డీఎస్పీ వెంకట అప్పారావు తెలిపారు. మంగళవా రం సోంపేటలో డీఎస్పీ విలేకరు లతో మాట్లాడుతూ.. ఒడిశాకు చెందిన దాకాటి హద్య, సింహా చలం సాహు, బురిడి అశోక్ పా త్రో కలిసి దొంగతనాలకు పాల్ప డుతున్నారు. అమాయకులు, నిరక్షరాస్యుల ను లక్ష్యంగా చేసుకొని ఏటీఎంల వద్ద కాపుకాస్తూ.. ఏటీఎం వాడడం తెలియని వారు వస్తే డబ్బులు తీస్తామని చెప్పి వారి నుంచి కార్డు తీసుకొని తొ లుత డబ్బు తీసి ఇచ్చేవారు. ఆ తరువాత వారి వ ద్ద ఉన్న నకిలీ ఏటీఎం కార్డును సదరు వ్యక్తులకు అందించేవారు. ఆ తర్వాత అసలు ఏటీఎం కార్డుతో ఖాతాలో ఉన్న మొత్తాన్ని కాజేసేవారు. ఈ విధం గా శ్రీకాకుళం టౌన్, ఆమదాలవలస, రాజాం, పా తపట్నం, కాశీబుగ్గ, కంచిలి, మందస, కోటబొమ్మా ళి, చీపు రుపల్లి, కశింకోట, ఒడిశాలో చోరీలకు పాల్పడ్డారు. ఇలా వీరు రూ.17,21,240 దొంగలించా రని, అందులో రూ.5,60,000, ఒక ద్విచక్ర వాహనం, ఏటీఎం కార్డులు రికవరీ చేసినట్టు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐ మంగరాజు, ఎస్ఐ లవరాజు పాల్గొన్నారు.




# మా రూటే వేరు!

**రణస్థలం, నవభూమి:–** జిల్లాలో వంశధార, నాగావళి నదీ పరీవాహక ప్రాంతాలు చాలా ఉన్నాయి. వాటిలో ప్రభుత్వం అధికారికంగా రీచ్‌లను ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా ఇసుకను అందిస్తోంది. కానీ, ఉచితం మాటున ఇసుక లూటీ యథేచ్ఛగా జరుగుతుంది. ఇసుకాసురులు జాతీయ రహదారి గుండా కాకుండా.. అంతర్ జిల్లా లింకు రహదారులను మార్గాలుగా ఎంచుకొని ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ముఖ్యంగా రణస్థలం మీదుగా నెల్లిమర్ల..అక్కడ నుంచి విజయనగరం, ఆపై విశాఖ నగరాలకు ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులకు తెలిసినా మౌనం దాల్చుతుండడం అనుమానాలకు తావిస్తోంది. వారికి మామ్మూళ్లు అందుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.అధికారుల ప్రమేయం..వాస్తవానికి పైడిభీమవరం వద్ద ఇసుక లారీలను నియంత్రించేందుకు ఉన్నతాధికారులు చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. తప్పుడు వే బిల్లులతో ఇసుక తరలిస్తున్న వాహనాలు ఈ చెక్‌పోస్టు వద్ద గతంలో పట్టుబడ్డాయి. దీంతో అధికారులు చెక్‌పోస్టు వద్ద నిఘా మరింత కట్టుదిట్టం చేశారు. దీంతో ఇసుకాసురులు రూటుమార్చారు. రణస్థలం మండల కేంద్రంలోని రామతీర్థాలు జంక్షన్ వద్ద ఇసుక వాహనాలు యూటర్న్ తీసుకుని, కమ్మసిగడాం, రామతీర్థాలు, నెల్లిమర్ల మీదుగా విజయనగరం, ఆపై విశాఖకు వెళ్తున్నాయి. ఇలా ప్రతిరోజూ జిల్లా నుంచి 150 లారీల ఇసుక విశాఖకు తరలిస్తున్నట్టు తెలుస్తోంది. ఇందులో సగానికి సగం నకిలీ వే బిల్లులతోనే ఇసుక తరలిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇందులో ప్రజాప్రతినిధుల ప్రమేయం కంటే కొందరి అధికారుల పాత్ర ఎక్కువగా ఉన్నట్టు ఆరోపణలు ఉన్నాయి. వారి ప్రమేయం లేకుండా ఇసుకను సరిహద్దులు దాటించడం అంత సులువు కాదు. అంతర్ జిల్లా చెక్‌పోస్టులు, పోలీసులు, టాస్క్‌ఫోర్స్ కళ్లుగప్పి ఇసుక




తరలించుకుపోతున్నారంటే వెనుక పెద్ద నెట్‌వర్క్ ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ అధికారులు ఎవరు? అన్నది ఇప్పుడు పెద్ద చర్చకు దారితీస్తోంది.లారీలకు బదులు టిప్పర్లు గతంలో ఇసుక తరలించేందుకు అక్రమార్కులు ఎక్కువగా లారీలను వినియోగించేవారు. కానీ, ఇప్పుడు భారీ స్థాయిలో టిప్పర్లను ఉపయోగిస్తున్నారు. లోతైన క్యాబిన్ ఉండడంతో ఒక్కో టిప్పర్‌లో 10 టన్నుల వరకూ ఇసుక పడుతుంది. అంటే 8 ట్రాక్టర్ల లోడును ఒకేసారి టిప్పర్‌లో తీసుకెళ్లవచ్చు. టిప్పర్ ఇసుక రూ.30 వేల పైమాటే. దూరం బట్టి దీని ధర పెరుగుతుంది. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవడంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది.నిఘా పెట్టాం..ప్రభుత్వం పేదలను దృష్టిలో పెట్టుకొని ఇసుకను ఉచితంగా అందిస్తోంది. కానీ, కొందరు ఇసుకను దొడ్డిదారిన తరలిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. దీనిపై ప్రత్యేకంగా నిఘా పెట్టాం. పైడిభీమవరం చెక్‌పోస్టు వద్ద సైతం కట్టుదిట్టం చేస్తాం.

# ముందడుగు!

**రాజమహేంద్రవరం–నవభూమి:–**కొత్త బార్ పాలసీపై అబ్కారీ శాఖ దాదా పుగా కసరత్తు పూర్తి చేసింది. త్వరలో కొత్త బార్‌లకు నోటిఫికేషన్ వెలువడనుంది. జగన్ హయాంలో ఇచ్చిన బార్‌ల లైసెన్స్‌లకు ఈ నెలాఖరుతో కాల పరిమితి ముగుస్తుంది. దీంతో ఈనెల 15వ తేదీలోగా కొత్త బార్‌లకు సంబం ధించి నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది. సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్‌లు అందుబాటులోకి రానున్నాయి. మద్యం దుకా ణాల కేటాయింపులో గీతకార్మికులకు ప్రభుత్వం 10 శాతం షాపులు కేటాయించింది. వీరికి లైసెన్స్ ఫీజు సైతం భారీగా తగ్గించింది. త్వర లో బార్ల లైసెన్సుల్లోను పది శాతం కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించింది. దుకాణాల్లో ధరలకే జగన్ హయాంలో బార్‌లలో ధరలను బార్లా తెరిచేశారు. అప్పటి ప్రభుత్వం ఇష్టానుసారం ధరలు పెంచుకోవచ్చని జీవో ఇవ్వడంతో అడ్డూ అదుపూ లేకుండా మందుబాబుల జేబులను గుల్ల చేశారు. వైసీపీ ప్రభుత్వం ఒకవైపు మ ద్యం ధరలను నూరుశాతం పెంచగా, బార్‌లలో దానిపై మరింత అదనంగా లాగేశారు. క్వార్ట రుకు రూ.50–రూ.70, బీర్‌కి ఏకంగా రూ.100–రూ.120 తీసుకుంటూ దోపిడీ చేశారు. ఐదేళ్లూ ఈ దందా సాగింది.ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ దోపిడీకి కొత్త మద్యం పాలసీతో అడ్డుకట్ట వేసింది. బార్‌లలో కూడా దుకాణాల్లో ధరలనే అమలుచేయాలని నిర్ణయానికి వచ్చింది. దుకా ణాల కంటే 10 శాతం ఎక్కువ ధర చెల్లించి బా ర్‌లు ప్రభుత్వ మద్యం డిపోల నుంచి కొనుగోలు చేస్తాయి.బార్‌లలో కూడా దుకాణాల ధరే నిర్ధా రిస్తే ఆ శాతాన్ని ప్రభుత్వం నష్టపోవాల్సి ఉం టుంది. దరఖాస్తు రుసుం రూ.5 లక్షలు ఉం టుందని చెబుతున్నారు.పర్మిట్ రూంలు కూడా జగన్ జమానాలో పిచ్చి బ్రాండ్లతో ఎంత ఆదాయం వచ్చిందో.. ఇప్పుడు దాదాపు 200 రకాల నాణ్యమైన బ్రాండ్లు ఉన్నా అంతే రాబడి నమోదవుతోంది. బీర్లలో పెరుగుదల కనిపిస్తే ఆ మేరకు మిగతా మద్యం బ్రాండ్లలో తరుగుదల నమోదవుతోంది.దీంతో ఆదాయం ఆశాజన కం గా ఉండడం లేదు. దీనిపై ప్రభుత్వం విశ్లేషణ చేయగా పర్మిట్ రూమ్‌లు లేకపోవడమే ఒక కారణమని తేలింది. ప్రస్తుతానికి అనధికారిక సిట్టింగ్‌లను చూసీచూడనట్టు వదిలేస్తున్నా.. ఆదాయం మెరుగుపడడం లేదు.బార్‌ల లైసె న్స్‌ల మాదిరిగానే పర్మిట్ రూంలకు ఈ సెప్టెం బరు నుంచి అనుమతులిచ్చే యోచనలో ప్రభు త్వం ఉంది.ఉమ్మడి జిల్లాలో 452 మద్యం దుకా



ణాలు ఉన్నాయి. 2019కి ముందు అన్ని షాపు లకు ఏడాదికి రూ.5 లక్షలు ఫీజుగా ఉండేది. ఇప్పుడు దానిని రెండు కేటగిరీలుగా చేయను న్నారు.మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.7.5 లక్షలు, మిగతా ప్రాంతాల్లో రూ.5 లక్షల ఫీజు విధించే అవకాశం ఉంది. ఉమ్మడి తూర్పులో కాకినాడ, రాజమహేంద్రవరం కార్పొరేషన్లు కాగా.. మిగతావి మునిసిపాలిటీలు, నగర పం చాయతీలు ఉన్నాయి. బార్‌లు, పర్మిట్ రూంల కు ఒకేసారి నోటిఫికేషన్ ఇస్తారా? లేదా వేర్వేరు గా విడుదల చేస్తారా? అనేది తెలియాల్సి ఉంది.నాడంతా 'బార్లా' రాష్ట్ర ప్రభుత్వం త్వరలో బార్ లైసెన్సుల జారీకి సిద్ధమవుతోంది. బహిరంగ వేలం ద్వారా కోట్లలో ఆదాయం వచ్చే ఛాన్స్ ఉన్నా అదేదీ కాదనుకుని లాటరీ ద్వారా బార్ల జారీ కి సన్నాహాలు చేస్తోంది. అయితే గత వైసీపీ ప్రభుత్వం బార్ల కేటాయింపులో అడ్డగోలుగా వ్యవహరించింది. భారీ అప్‌సెట్ ధరలను నిర్ణయించి వ్యాపారుల మధ్య పోటీ పెంచిం ది. అదే సమయంలో అప్పటి అధికార పార్టీ నేతలు ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే శారు. బార్ల వ్యాపారులను సిండికేట్ చేసి వారి నుంచి తక్కువ ధరకు కోట్ చేయించి తద్వారా వారి నుంచి లాగేశారు. తద్వారా పోటీ లేకుండా తక్కువ ధరకే వైసీపీ అను కూల వ్యాపారులు 2022 నుంచీ బార్లు నిర్వ హిస్తూ భారీగా సంపాదిస్తున్నారు. గతంలో ఒక్కో బార్‌కు ప్రభుత్వం రూ.35 లక్షల ప్రారంభ ధర నిర్ణయిస్తే ఏరియా ఆధారంగా వేలంలో రూ.కోటికిపైగా పలకాల్సింది. కానీ నేతలు, వ్యాపారులు సిండికేట్ అయి అప్ సెట్ ధరకు పది శాతం కూడా అదనంగా రాకుండా చేసి ఉమ్మడి జిల్లాలో అప్పటి వైసీపీ ప్రజాప్రతినిధులు భారీగా సంపాదిం చారు. ఒక్క కాకినాడ జిల్లాలో 15 బార్లకు వేలం నిర్వహించారు. ఒక్క కాకినాడ కార్పొ రేషన్ పరిధిలో 11 బార్‌లను తక్కువ ధరకు లాగేసుకున్నారు. పోటీ పెరగకుండా ఉండేం దుకు పదకొండు బార్‌లకు పద్దెనిమంది బరి లో ఉంటే అప్పటి సీటీ ఎమ్మెల్యే ద్వారంపూ డి ఏడుగురిని దారికి తెచ్చారు. వేలం నుంచి పోటీదారులను తప్పించి ఒక్కో బార్‌కు రూ.35 లక్షల ప్రారంభ ధరగా ప్రభుత్వం నిర్ణయిస్తే కేవలం రెండు లక్షలే అదనంగా వేసి రూ.37 లక్షలకు కోట్ చేశారు. తద్వారా భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడింది.బార్లకు లాటరీ..మద్యం షాపుల తరహాలోనే బార్లకు లాటరీ తీయాలని ప్రభుత్వం యోచిస్తోంది. జగన్ హయాంలో వేలం విధానంలో రెండేళ్ల పరిమితికి జారీ చేసిన లైసెన్స్‌లను గడువు ఈ నెల 31వ తేదీతో ముగుస్తోంది. ఈ నేప థ్యంలో కొత్త బార్లకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. లైసెన్స్ ఫీజుల నిమిత్తం రెండు ప్రతిపాదనలను ఎక్సైజ్ శాఖ సిద్ధం చేసింది. నగర పంచాయతీల్లో రూ.35 లక్షలు, మునిసిపాలిటీల్లో రూ.40 లక్షలు, నగరపాలక సంస్థల పరిధిలో రూ.45 లక్షలు మొదలు ప్రతిపాదన కాగా.. వరుసగా రూ.55 లక్షలు, రూ.65 లక్షలు, రూ.75 లక్షలు రెండో ప్రతిపాదనగా ప్రభుత్వం ముందుంచింది. అయితే ఖచ్చితంగా ఒక్కొక్క బారుకు నాలుగు దరఖాస్తులు పడాల్సిందేనన్న నిబంధన ఉంది. ప్రభుత్వం మొదటి ప్రతి పాదనకు మొగ్గు చూపుతుండగా ఆదాయం తగ్గుతుండ దంతో ఏంచేయాలో ప్రశ్నార్థకంగా మారింది.ఆ అంత రాన్ని పూడ్చడానికి బార్‌ల సంఖ్య పెంచాలని భావిస్తు న్నారు.ప్రస్తుతం తూర్పుగోదావరిలో 20, కాకినాడ జిల్లాలో 13, కోనసీమ జిల్లాలో 10 కలిపి మొత్తంగా 43 బార్లు ఉన్నాయి.ఈ సంఖ్య 60కి పెరిగే అవకాశం ఉంది.

# మా రోడ్లను బాగు చేయండి

**రాచర్ల–నవభూమి :** మండలంలోని పలుగుంటిపల్లి గ్రామం నుంచి అనుములపల్లె మెయిన్ రోడ్డు వరకు చేపట్టిన తారు రోడ్డు నిర్మాణ పనులు పట్టించుకోరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉపాధి హామీ ద్వారా దాదాపు రూ.55లక్షల నిధులతో ఈ రోడ్డు మంజూరు కాగా, గత వైసీపీ హయాంలో పనులు ప్రారంభించారు. నిర్మాణ పనుల్లో భాగంగా కంకర కూడా పరిచారు. అనంతరం ఏమైందోగానీ నిర్మాణ పనులు ఆగిపోయా యి. ఉన్న రోడ్డును అలాగే ఉంచకుండా కంకర పరిచి లేని సమస్యలు తెచ్చిపెట్టారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దారిన వచ్చి పోయే వాహనాలు స్లిప్ అయి కంకర రాళ్లు లేచి ముఖాలకు తగులుతున్నాయని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.తుమ్మల చెరువు రోడ్డుకు మోక్షం ఎప్పుడో తర్లుపాడు : మండలంలోని తర్లుపాడు నుంచి తుమ్మలచెరువుకు వెళ్లే రోడ్డుకు మోక్షం ఎప్పుడు కలుగుతుందోనని ప్రజలు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఈ రోడ్డు అడుగుకో గుంత, గజానికో గొయ్యి అన్న చందంగా ఉంది. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. తర్లుపాడు నుంచి తుమ్మలచెరువుకు కేవలం 6 కి.మీ. రోడ్డుపై నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. ఈ రోడ్డు గుండా వేళ్లే ద్విచక్రవాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రోడ్డు బాగుచేయాలని గత ఆరేళ్ల నుంచి అనేకసార్లు విన్నవించుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఈ ప్రభుత్వంలోనైనా ఈ రోడ్డుకు మోక్షం కలుగుతుందోనేమని ఆశగా ఎదురు చూస్తున్నారు.రోడ్లపై గుంతలు పూడ్చండి పొదిలి : అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలకు రోడ్లపై గుంతలు పడి ఛిద్రమవుతున్నాయి. పట్టణంలోని మార్కాపురం అడ్డరోడ్డు సమీపంలో పండు చికెన్ సెంటర్ వద్ద, ఎంపీడీవో కార్యాలయం ముందు, పాతపోస్టాఫీస్ వద్ద, చిన్నబస్టాండ్ దాటిన తరువాత పొదిలి – ఒంగోలు రహదారిలో గుంతలు ఏర్పడి ప్రమాదాలకు దారితీస్తున్నాయి.

## శ్రీలంక సముద్ర జలాల్లో పట్టుబడిన కాకినాడ ఫైబర్ బోటు



**కె.గంగవరం, నవభూమి:–** కాకినాడకు చెందిన ఫైబర్ బోటును శ్రీలంక సముద్ర జలాల్లో సోమవారం రాత్రి గస్తీ సిబ్బంది పట్టుకున్నారు. స్థానిక జగ న్నాథపురం పరదేశమ్మపేటకు చెందిన పం తాడి బ్రహ్మానందం కేరళలో రూ.40 లక్షలు పెట్టి ఫైబర్ బోటు కొనుగోలు చేసి కాకినాడ తీసుకు వస్తుండగా ఈ ఘటన జరిగింది. రామేశ్వరం బ్రిడ్జి దిగువ నుంచి రావాల్సిన బోటు జీపీఎస్ సాంకేతిక లోపం వల్ల చుట్టుతిరిగి ప్రయాణిస్తూ శ్రీలంక సముద్ర జలాల్లోకి వెళ్లిపోయారు. దీంతో ఆ దేశ గస్తీ సిబ్బంది ఫైబర్ బోటు, అందులోని నలుగురు మత్స్యకారులను అదుపులోకి తీసు కుని ఇక్కడి మత్స్యశాఖ అధికారులకు సమా చారం తెలిపారు. అదుపులోకి తీసుకున్న మత్స్యకారుల్లో పంతాడి బ్రహ్మానందం, చింతా నాగేశ్వరరావు, కర్రి నూకరాజు, కొప్పాడి శ్రీను ఉన్నారు. వారిని సురక్షితంగా తీసుకువచ్చేందు కు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండ బాబు జిల్లా అధికారులతో మాట్లాడారు. శ్రీలం కలో అరెస్టయిన మత్స్యకారుల్లో ఒకరైన కర్రి నాగరాజు అత్తగారి గ్రామం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కె.గంగవరం మండ లంలోని మసకపల్లి. నాగరాజు అరెస్టుతో గ్రామ ంలోని వారి కుటుంబం ఆందోళనకు గురైంది. ఆందోళన చెందవద్దని సర్పంచ్ పల్లి అన్నపూర్ణ కళ్యాణ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. అరెస్టయిన నలుగురిని తిరిగి భారత్‌కు తీసుకువస్తామని మత్స్యకార సంఘం నాయకుడు కర్రి చిట్టిబాబు తెలిపారు. మంగళవారం ఆయన కోటిపల్లిలో విలేకర్లతో మాట్లాడారు. దీనిపై రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ద్వారా కేంద్ర ప్రభుత్వంతో మా ట్లాడి శ్రీలంక అధికారులతో సంప్రదింపులు జరి పామని, త్వరలోనే వారిని దేశానికి తీసుకువ స్తామని ఆయన చెప్పారు. ఆయా కుటుంబాలు వారు ఆందోళన చెందవద్దని కోరారు.

## స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి




**కాకినాడ), నవభూమి:–**కాకినాడ పోలీసు పరేడ్ మైదానంలో ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్ హాలులో స్వాత్రంత్య వేడుకల ఏర్పాట్లపై సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారన్నారు. విద్యార్థు లతో సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ పథకాల శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటుకు ముందుస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా శాఖల ప్రగతి నివేది కలను బుధవారంలోగా పంపించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో అత్యుత్తమ సేవలు అందించిన వారి పేర్లను అవార్డులకు సిఫార్సు చేయాలన్నారు. అవార్డు లకు గౌరవం పెరిగేలా ఉత్తమ పనితీరు కనబర్చిన వారిని మాత్రమే గుర్తించి వారి పేర్లను ఈనెల 7వ తేదీలోపు పంపించాలన్నారు. పోలీసు పరేడ్ మైదా నంలో 15వ తేదీ ఉదయం 9 గంటల నుంచి జరిగే వేడుకలకు ప్రజలు, స్వా తంత్ర్య సమరయోధుల కుటుంబీకులు, ఇతర ప్రముఖులు ఆహ్వానితులేనన్నా రు. వేదిక, సీట్లు, సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీ ఆధ్వ ర్యంలో ముందుగానే పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. అందరికీ సరిపడేలా తాగునీరు సమకూర్చాలన్నారు. పోలీసు, ఎన్‌సీసీ విభాగాల వారు గార్డ్ ఆఫ్ హానర్, పరేడ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి పెట్టాలన్నారు. అతిథులు, సామాన్య ప్రజలు, విద్యార్థులు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బంది కల గకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు సరిచూసుకోవాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు భాగసాములవుతారని, ఈ మేరకు సిటింగ్ ఏర్పాట్లు చేయాలన్నా రు. సమావేశంలో ఎస్పీ బిందుమాధవ్, జేసీ రాహుల్ మీనా పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు పెడితే పగులగొడతాం

**కల్లూరు, నవభూమి:–** స్మార్ట్ మీటర్లు పెడితే పగుల గొడతామని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. స్మార్ట్ మీటర్ల విధానానికి వ్యతిరేకంగా ప్రజాసంఘాల ఐక్యవే దిక ఆధ్వర్యంలో కర్నూలు విద్యుతశాఖ కార్యాలయాల ముందు మంగళ వారం ధర్నా నిర్వహించారు. సి.గురుశేఖర్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో సీఐటీయూ జిల్లా నాయకుడు టి.రాముడు, రైతుసంఘం సహాయ కార్య దర్శి శ్రీని వాసరావు, ఏఐడీఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి హరీష్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎండీ ఆనంద్‌బాబు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లు పగులగొట్టమని పిలుపునిచ్చిన టీడీపీ నేతలు అధికారం లోకి రాగానే స్మార్ట్ మీటర్లను ఎలా బిగిస్తారని విమర్శించారు.స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని ఏపీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా డిమాండ్ చేశారు. మంగళవారం రైల్వేస్టేషన సమీపంలోకి కర్నూలు డివిజన కార్యా లయం ముందు ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా చేశారు.ఇండస్ట్రియల్ ఏస్టేట్‌లోకి విద్యుత ఏఈ కార్యాలయలం ముందు వామపక్ష, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు ధర్నా చేశారు. అనం తరం ఏఈ సుజాతకు వినతిపత్రం అందించారు.స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని సీఐటీయూ నగర అధ్యక్షుడు నరసింహులు, ఆటో యూనియన నగర కార్యదర్శి బి.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం బి.క్యాంపు విద్యుత కార్యాలయం ముందు ప్రజా సంఘాల ఐఖ్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా చేశారు.కార్పొరేట్లకు దోచిపెట్టే స్మార్ట్ మీటర్లు వద్దని కార్మిక ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకుడు గౌస్‌దేశాయ్ అన్నారు. మంగళవారం జోహ రాపురం కరెంట్ ఆపీసు ముందు ధర్నా చేశారు.ఉలిందకొండ విద్యుత సబ్‌స్టేషన ముందు రైతుసంఘం మండల కార్యదర్శి కృష్ణ, సీఐటీయూ కార్యదర్శి కె.మధు ఆధ్వర్యంలో ధర్నా చేశారు.